**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 6 మే 2025 పేజీలు : 5 వెల : 2.00

## సివిల్ మాక్ డ్రిల్స్ పై రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశం



సివిల్ మాక్ డ్రిల్స్ పై రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశం.రాష్ట్రాలను అప్రమత్తం చేస్తున్న కేంద్ర సర్కార్.ఎయిర్ రైడ్ సైరన్ టెస్టులు, పౌర శిక్షణ, బ్లాక్అవుట్ ప్రొటోకాల్‌లు, ప్రజల తరలింపు ప్రక్రియ వంటి రిహార్సల్స్ ఉంటాయి.సాధారణంగా యుద్ధం లేదా వైమానిక దాడులు వంటి అత్యవసర పరిస్థితులకు సిద్ధం కావడానికి ఇటువంటి మాక్ డ్రిల్స్ చేస్తారు. వైమానిక దాడి చేస్తున్నారన్న దాన్ని సూచించడానికి సైరన్‌లు మోగిస్తారు. యుద్ధ జరిగితే శత్రువుల వైమానిక దాడుల గురించి ప్రజలను హెచ్చరించడానికి వీటిని మోగిస్తారు.అత్యవసర సమయాల్లో ఏమి చేయాలో నేర్పించడానికి ప్రజలకు శిక్షణ ఇవ్వనున్నారు. క్రాష్ బ్లాక్అవుట్ ప్రొటోకాల్ గురించి కూడా అవగాహన కల్పిస్తారు. క్రాష్ బ్లాక్అవుట్లో భాగంగా రాత్రి సమయంలో శత్రు దేశ యుద్ధ విమానాల్లోని వ్యక్తులు భూమిపై ముఖ్యమైన ప్రాంతాలను చూడకుండా రాత్రిపూట అన్ని లైట్లు ఆపేస్తారు.విద్యుత్ కేంద్రాలు లేదా సైనిక భవనాలు వంటివాటిని శత్రువులు తమ యుద్ధ విమానాల నుంచి చూడకుండా చేయడానికి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. మాక్ డ్రిల్‌లో భాగంగా ఈ ప్రక్రియను కూడా నేర్పిస్తారు. పెద్ద పెద్ద బ్లాంకెట్లతో వాటిని కప్పడం, భవనాలకు పెయింట్ వేయడం, పొగలు వచ్చేలా చేయడం వంటి అనేక విధానాలను ఇందుకోసం పాటించవచ్చు. అవసరమైతే ప్రజలు సురక్షితంగా, త్వరగా ఎలా మరోచోటికి వెళ్లారో రిహార్సల్ ద్వారా చూపిస్తారు.పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ ఉగ్రవాదులపై భారత్ సైనిక చర్యలకు దిగనున్నట్లు అంచనాలు ఉన్నాయి. ఒకవేళ యుద్ధం జరిగితే తీసుకోవాల్సిన ముందస్తు చర్యల్లో భాగంగా కేంద్ర సర్కారు సూచనలు చేస్తోంది. మొదట సరిహద్దు రాష్ట్రాలను కేంద్ర సర్కారు అప్రమత్తం చేసింది.

## కేంద్ర మంత్రితో సీఎం భేటీ



రీజినల్ రింగు రోడ్డు(ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంతో పాటు ఇప్పటికే టెండర్లను ఆహ్వానించిన నేపథ్యంలో ఆర్థిక అనుమతులను మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి..కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. సోమవారం రాష్ట్ర పర్యటనకు వచ్చిన గడ్కరీ తిరుగు ప్రయాణంలో సాయంత్రం 8 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈ క్రమంలో అక్కడి లాంజ్‌లో ఆయనతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల నిర్మాణాలపై గడ్కరీతో చర్చించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగంతో పాటు దక్షిణభాగం నిర్మాణాన్ని ఏకకాలంలో పూర్తిచేసేందుకు సహకరించాలని కోరారు.ఎన్‌హెచ్-765లోని హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్‌ను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెసవేను వీలైనంత త్వరగా మంజూరు చేయాలని కోరారు. ఔటర్ రింగు రోడ్డు(ఓఆర్ఆర్)-ఆర్ఆర్ఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్ల అభివృద్ధి ఆవశ్యకతను గడ్కరీకి వివరించారు.హైదరాబాద్-డిండి-మన్ననూర్, హైదరాబాద్-మంచిర్యాల గ్రీన్‌ఫీల్డ్ హై వే, ఓఆర్ఆర్ నుంచి మన్నెగూడ వరకు రేడియల్ రోడ్ల అభివృద్ధి పనులు కూడా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ మల్లు రవి తదితరులు ఉన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలతో పొన్నం సమావేశం




ఆర్టీసీ కార్మికులు సమ్మె చేయొద్దని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. "ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నది. ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నాం. ఈ సమయంలో కార్మికులు సంస్థకు అండగా నిలవాలి. సమ్మె నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి" అని కోరారు. కార్మికుల సమస్యలు వినేందుకు తాను, సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని తమ ఆఫీసుల తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని చెప్పారు.సోమవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలతో పొన్నం సమావేశమయ్యారు. ఇందులో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ అశ్వత్థామ రెడ్డి (టీఎంయూ), ఎన్ఎంయూ వైస్ చైర్మన్ ఎం.నరేందర్, బీఎంఎస్ కోచైర్మన్ ఎర్ర స్వామి కుమార్, ఎస్‌టీఎంయూ కోచైర్మన్ పున్న హరికిషన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యమే తమకు ప్రాధాన్యమని తెలిపారు. గత 16 నెలలుగా సంస్థ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ఒక్క విషయంలోనైనా ఇబ్బంది పెట్టామా? అని ప్రశ్నించారు. సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బంది పడతారని, ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

## ఒక్కసారిగా భూప్రకంపనలు

### ఇండ్లలో నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు




ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో సోమవారం పలు చోట్ల భూకంపం సంభవించింది.ఉత్తర తెలంగాణలో సోమవారం సాయంత్రం భూప్రకంపనలు కలకలం రేపాయి. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలోని పలు చోట్ల భూమి కంపించింది. కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం మండలాల్లో 10 సెకన్ల పాటు భూమి స్వల్పంగా కంపించింది. ఒక్కసారిగా భూప్రకంపనలు రావడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఇండ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. కాగా, రెండుసార్లు భూమి కంపించిందని స్థానికులు చెబుతున్నారు.గోలేటి సమీపంలో పులికుంట కేంద్రంగా భూకంపం. సాయంత్రం గం. 6:50:22 ని. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పులికుంట కేంద్రంగా కంపించిన భూమి. కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలతో పాటు జయశంకర్ భూపాలపల్లి, సిరిసిల్ల జిల్లాలలోని పలుప్రాంతాల్లో భూకంప ప్రభావం కనిపించింది. భూకంప తీవ్రత 3.8 గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారిక వెబ్సైట్‌లో పేర్కొన్నది.




| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

# పాకిస్తాన్ వలసవాదులను దేశం నుండి తరిమేయాలి



**మల్యాల. మే 05(మన వార్త ప్రతినిధి)** భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మల్యాల మండల బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ లోని ఆర్ఐ.రాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు మాట్లాడుతూ తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు గత నెల 22న కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు బలిగున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నామన్నారు.. ఈ హేమమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుందన్నారు. ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతు నిలుస్తున్నాయని అన్నారు. గాజుల మల్లేశం మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న, లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ జాతీయులు అందరినీ వెంటనే గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొల్లూరు గంగాధర్. నేరెళ్ల శ్రవణ్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. నులుగొండ సురేష్. కిల్లెటి రమేష్. కటకంలత. పిల్లి రాజశేఖర్. బొడిగె సురేష్. చక్రం గౌడ్. నడిపి మల్లేశం. గుగ్గిల గంగారం. సామ మైపాల్. కొను శ్రీనివాస్. శ్రీధర్ గౌడ్. పొనుగంటి గౌతం. జనగం రాములు. డబ్బు గోవర్ధన్. రమేష్. హరీష్. నాగరాజ్. నీలం రవి. హర్షవర్ధన్. మౌనిక్. సంఘ శంకర్. నల్ల జీవన్. వృత్త కిషన్. సొనాకుల శ్రీనివాస్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# వాహనాలు విస్తృతంగా తనిఖీలు లి



**గజ్వేల్ మే 05, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ రైల్వే బ్రిడ్జి, వద్ద సిద్దిపేట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం మేరకు గజ్వేల్ సీఐ మురళీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఎస్ఐ జగదీశ్వర్ ట్రాఫిక్ , పోలీసుల సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేస్తూ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్, ఆర్సి, హెల్మెట్ చెకింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు వాహనదారులలో ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ పై ప్రతిరోజు నిర్వహిస్తామని తెలిపారు వాహన తనిఖీలు భాగంగా పాల్గొన్నవారు గజ్వేల్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్, సత్యనారాయణ,గణేష్, మహేష్ , స్వామి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా అల్పాహారం పంపిణీ




**గజ్వేల్ మే 05 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద సోమవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని ఉప్పల శ్రీనివాస్ గుప్తా రాజకీయ వ్యాపార రంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిషత్తు లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో నేతి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్,తోట బిక్షపతి, ఆదిమూలం నారాయణ, దొంతుల సత్యనారాయణ, కొమరవెల్లి ప్రవీణ్, ఉత్తునూరు సంపత్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి వినతులను పరిష్కరించాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ మే 05(మనవార్త ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ఈ సందర్భంగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 143 వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దాతలు ఆదుకోండి ప్లీజ్



**వెంకటాపూర్ మే 5 మనవార్త**

అందరి పిల్లలానే ఆడుకోవాల్సిన కొడుకు మంచానికే పరిమితమై, కదలలేని స్థితిలో కొడుకు పడుతున్న భాధను చూసి దుఃఖంతో రోదిస్తున్న తల్లిదండ్రులు, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం (రామప్ప) పాలంపేట గ్రామానికి చెందిన భీమకాని వెంకటేష్ – మౌనిక దంపతుల రెండో కుమారుడు యశ్విన్ 6 సంవత్సరాలు పుట్టినప్పటి నుండి కాళు ్ళ చేతులు పని చేయక కూర్చోలేని,నడవలేని పరిస్థితిలో ఉన్నాడు, అందరిలాగే తమ కొడుకు నడవాలని ఉద్దేశ్యంతో అప్పు చేసి ఉన్నది మొత్తం అమ్మి 5లక్షలతో వైద్యం (ఆపరేషన్) చెపించారు, మరింత వైద్యం కోసం మరో 3లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతాయని వైద్యలు చూచించారు, డబ్బులు లేని పరిస్థితిలో దాతల సాయం కోసం అర్జిస్తూ,మానవతా దృక్పథంతో సహాయం చేయాలని వేడుకుంటున్నారు,దాతల సాయం చేసేవారు, ఫోన్ పే నెంబర్ 9951535509,అకౌంట్ నెంబర్ 73151843004 ఐఎఫ్ఎస్ఈ కోడ్ టీజీ 0005140 భీమకాని మౌనిక నెంబర్ కి పంపి దాతృత్వం చాటుకోగలరని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన గజ్వల్ ఏరియా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ లి



**గజ్వేల్ మే 05 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా మరియు గజ్వల్ ఏరియా కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులను సన్మానించిన టి టి డిసిఏ కోశాధికారి మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు తోడుపునూరి రాజు మరియు టీటిడీసీఏ కార్యవర్గ సభ్యులు మెదక్ జిల్లా పి ఎస్ టి ఎస్ సంగారెడ్డి జిల్లా పిఎస్ టిఎస్ సిద్దిపేట సి డి ఏ జిల్లా పిఎస్ టిఎస్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపినారు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ వేముల వెంకటేశ్వరరావు జనరల్ సెక్రెటరీ సిఏడిఏ సిద్దిపేట జిల్లా గజ్వేల్ సిఐడిఏ అధ్యక్షులు పేర్ల దేవదాసు, గజ్వేల్ ఏరియా ఉపాధ్యక్షులు బిక్కుమల్ల సంతోష్, జనరల్ సెక్రెటరీ యాదగిరి, రాజ గౌడ్, గజ్వేల్ ఏరియా కార్యదర్శులకు సభ్యులకు అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాల బాగు కోసం నిత్యం కృషి చేస్తున్నాం మెడికల్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు, నాణ్యమైన మందులు సరసమైన ధరలకు ప్రజలకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు


# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..



**–మొత్తం 167 దరఖాస్తుల స్వీకరణ...**

**వేములవాడ , మే 05 (మన వార్త ప్రతినిధి నందు రావు)** ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 167 దరఖాస్తులు వచ్చాయి. సిపిఓకు 1, జిల్లా వ్యవసాయ అధికారి 1,జిల్లా పౌర సరఫరాల అధికారి 5, జిల్లా విద్యాధికారి 3, జిల్లా వైద్యాధికారి 10, మైనార్టీ సంక్షేమ అధికారి 1, డి ఆర్ డి ఓ 3, జిల్లా సంక్షేమ అధికారి 4, ఈ డీ ఎం 1, గృహ నిర్మాణ శాఖకు 6, ఎల్డీఎం 4, సెస్ కార్యాలయం 4, మెడికల్ కాలేజీ 1, ఎంపీడీవో ఇల్లంతకుంట 2, గంభీరావుపేట 5, కోనరావుపేట 2, ముస్తాబాద్ 3, తంగళ్ళపల్లి 12 , వేములవాడ రూరల్ 1 ఎల్లారెడ్డిపేట 4, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల 11,మున్సిపల్ కమిషనర్ వేములవాడ 3,ఆర్డీవో సిరిసిల్ల 6 ఆర్డీవో వేములవాడ 4, ఎస్డి సి 16, ఎస్పీ కార్యాలయం 3తహసిల్దార్ బోయిన్పల్లి 5, చందుర్తి 3, ఇల్లంతకుంట 8, గంభీరావుపేట 3, కోనరావుపేట 3, ముస్తాబాద్ 2, సిరిసిల్ల 3, తంగలపల్లి 9, వీర్నపల్లి 1, వేములవాడ 4,వేములవాడ రూరల్ 2, ఎల్లారెడ్డిపేటకు 6, డీసీఎంఎస్ కు 1 వచ్చాయి. ప్రజావాణిలో డీఆర్డీ ఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ అధ్యక్షుడిగా మిర్జా ఉమైరుల్లా బైగ్



**వరంగల్ మే05(మనవార్త ప్రతినిధి):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణ కోసం పని చేసే తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ నూతన జిల్లా అధ్యక్షుడిగా మిర్జా ఉమైరుల్లా బైగ్ గారిని నియమించినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ అధికారికంగా ప్రకటించారు.మిర్జా ఉమైరుల్లా బైగ్ మాట్లాడుతూ 1ఈ పదవి నాకు గౌరవంతో పాటు గొప్ప బాధ్యతను అందించిందని భావిస్తున్నాను. జిల్లా జర్నలిస్టుల హక్కుల కోసం సంక్షేమం కోసం నేను నిరంతరం పనిచేస్తాను. న్యాయబద్ధంగా, నిబద్ధతతో యూనియన్ విలువలను ముందుకు తీసుకెళ్తాను అని తెలిపారు.ఈ విశిష్టమైన బాధ్యత నాకిచ్చినందుకు యూనియన్‌కు మరియు రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.నాపై చూపిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. జర్నలిస్టుల హక్కుల కోసం, వారి అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తాను అని చెప్పారు.ఈ సందర్భంగా మిర్జా ఉమైరుల్లా బైగ్ జిల్లా జర్నలిస్టుల హక్కుల కోసం నేను నిబద్ధంగా పనిచేస్తాను అని చెప్పారు.

# హన్మకొండ డీసీసీ అధ్యక్ష పదవి దళితులకే కేటాంచాలి



**–టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య.**

**హసన్ పర్తి మే 05(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఈసారి అయిన దళితులకే అవకాశం ఇవ్వాలని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అధిష్టానాన్ని కోరారు.సోమవారం హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజభద్రయ్య మాట్లాడారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ గత చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటూ పార్టీ కష్ట కాలాల్లో ఉన్నప్పుడు పార్టీ వెన్నంటే దళితులు ఉన్నారని తెలిపారు.అధిష్టానం అగ్రకుల నాయకులకు టిక్కెట్లు ఇచ్చినా.వారిని గెలుపించుకున్నా ఘనత దళితులదన్నారు.ఉమ్మడి డీసీసీలో కూడా దళితులకు తగిన స్థానం దక్కలేదని చెప్పరు. ఇప్పటికయినా డీసీసీ అధ్యక్ష పదవిని దళితులకే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశములో. సిద్దాపురం మాజీ సర్పంచ్ జట్టి యుగంధర్,కాంగ్రెస్ నాయకులు రామంచ ఐలయ్య,జట్టి శ్రీధర్,అర్కిల్ల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి సహోద్యోగుల ఆర్థిక సాయం




**హనుమకొండ మే 05(మనవార్త ప్రతినిధి):** ఆకస్మికంగా మరణించిన తమ తోటి కానిస్టేబుల్ కుటుంబానికి తమ వంతు బాధ్యతగా ఆర్థిక సాయాన్ని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ చేతుల మీదుగా అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ. ఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న 2013 బ్యాచ్ కు చెందిన బండారి కిరణ్ కుమార్, గత ఏడాది నవంబర్ 16 తారీఖున ఆకస్మికంగా మరణించాడు. దీనితో మరణించిన తమ మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలనే ఆలోచన మరణించిన కానిస్టేబుల్ బ్యాచ్ కు చెందిన వరంగల్ కమిషనరేట్, ఆదిలాబాద్ జిల్లాకు,పోలీస్ కానిస్టేబుళ్ళతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది సమకుర్చిన 2లక్షల87వేల రూపాయల్లో 2లక్షల50వేల రూపాయలను రికరింగ్ డిపాజిట్ పత్రాలతో, ఇంటి అవసరాల నిమిత్తం 37వేల రూపాయల నగదును వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు అందజేశాసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మరణించి కానిస్టేబుల్ కుటుంబానికి సహోద్యోగులు తమవంతు కర్తవ్యంగా ఆర్థిక సాయం అందించడం చాలా సంతోషకరమైన విషయమని, బాధల్లో వున్న వ్యక్తులకు సాయం అందించడం ఓ బాధ్యతగా భావించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమం అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఆర్. ఐ సింహాచలం శ్రీనివాస్ తో పాటు కానిస్టేబుళ్లు శివ, రాజు పాల్గొన్నారు.

# కూలీల కూలీరేటు పెరిగేలా కృషి చేయాలి



**–డిఆర్డిఓ మేన శ్రీను...**

**హసన్ పర్తి మే05(మనవార్త ప్రతినిధి):** ఉపాధి హామీ కూలీల కూలీరేటు పెరిగేలా సిబ్బంది కృషి చేయాలని హనుమకొండ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్ డిఓ మేన శ్రీను అన్నారు.సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హసన్ పర్తి,ఐనవోలు, ఎల్కతుర్తి మండలాల ఎంపీడీఓలు,ఏపిఓలు,పంచాయతీ కార్యదర్శులు,ఈసిలు,టీఏలు,ఫీల్డ్ అసిస్టెంట్ లతో క్షేత్రస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డీఆర్డీఓ మేన శ్రీను మాట్లాడుతూ ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామంలో 200 మందితో పని చేయంచాలని,కూలీలకు రూ.307 పడే విధంగా కొలతలు ఇవ్వాలని ఆదేశించారు.అలాగే పని ప్రదేశంలో నీడ సౌకర్యం కల్పించాలని,కూలీలకు సరిపడ నీరు అందించాలని కార్యదర్శులను ఆదేశించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 6 నుండి 10 వరకు కూలీలతో పనులు చేయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిడి శ్రీనివాస్ రావు,హసన్ పర్తి ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి,ఎంపీడీఓలు, ఏపీవోలు, ఈసీలు,టిఎలు, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## మే 20వ తేదీ దేశ వ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయండి



**–కె. ఏసు రత్నం ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి...**

**నిజాంపేట్, మే 5, (మన వార్త ప్రతినిధి రాజు)**

మే 20వ తేదీ దేశ వ్యాప్తంగా సమ్మె చేయాలనీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు సమ్మె నోటీస్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఎన్డియే ప్రభుత్వం తన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నది. కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకొన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చింది. వీటికి వ్యతిరేకంగా గత ఇదేళ్లగా కార్మికవర్గం చేస్తున్న ఆందోళన, పోరాటాలతో లేబర్ కోడ్ల అమలు 5 సంవత్సరాలు ఆలస్యమైన, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నారు అని గుర్తు చేశారు. కనుక కార్మిక, కర్షక, రైతు, ప్రజా వెతిరేకంగా విధానాలను తిప్పికొట్టాలని మే 20వ తేదీన జరగబోయే సమ్మెను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, ఏఐటీయూసీ మున్సిపల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరినాథ్ రావు, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## పై ఓవర్ ను ప్రారంభించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి



**–శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్...**

**శేరిలింగంపల్లి, మే 05 (వాన వార్త ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తూ లింగంపల్లి–బిహెచ్ఇఎల్ పై ఓవర్ ను ప్రారంభించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి వద్ద 172. 5 కోట్ల రూపాయలతో 1.65 కిలోమీటర్ల పై ఓవర్ ను ముఖ్య అతిథులుగా కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరి, కేంద్ర గనుల శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఆరోగ్య మరియు వైద్య కాబినెట్ మంత్రి దామోదర రాజ నరసింహ, చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ %డ% బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవాదాయ %డ% అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎంఎల్సీ అంజి రెడ్డి, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి, ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ తదితర డివిజన్ల కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి పై ఓవర్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు రవీందర్ రావు, కొండల్ రెడ్డి, యాదా గౌడ్, కే రాంచందర్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, రాజ్ కుమార్, మహేష్, మల్లేష్, పవన్, నటరాజ్, తదితర డివిజన్ల నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్య ద్వారానే అన్ని సాధ్యం టీ రాజు



**–టీ వై ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత లైబ్రరీ సేవలు..**

**గజ్వేల్ మే 05 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్య ద్వారానే అన్ని సాధ్యమని టీ వై ఆర్ ఫౌండేషన్ చైర్మన్ తలకొక్కుల రాజు అన్నారు, సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ టీ వై ఆర్ ఫౌండేషన్ చైర్మన్ టి రాజు మాట్లాడుతూ టి వై ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయం విజ్ఞాన కేంద్రం మరియు కెరీర్ గైడెన్స్ అందుబాటులో ఉ ఒదని, గత కొన్ని సంవత్సరాలుగా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పక్కన టీ, వై, ఆర్,భవనంలో ఉ చిత గ్రంథాలయం విజ్ఞాన కేంద్రం కెరీర్ గైడెన్స్ కొనసాగించడం జరుగుతుందని గజ్వేల్ మరియు పరిసర ప్రాంతాలవారు ఎంతోమంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, సంతోషం వ్యక్తం చేశారు అలాగే ఈ సేవలు పొందిన వారు ఎంతోమంది ఉన్నత ఉద్యోగాలు సాధించారని గుర్తు చేశారు, అలాగే విద్యతోపాటు విజ్ఞానం, జనరల్ నాలెడ్జ్ అవసరమని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత గ్రంథాలయలు ఏర్పాటు చేసి మెటీరియల్స్ అందజేయడం జరిగిందని రానున్న రోజుల్లో టీవైఆర్ ఫౌండేషన్ ద్వారా మరిన్ని విస్తృత సేవలు అందిస్తామని అలాగే ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని, విద్యార్థినీ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.


## కారల్ మార్క్స్ 207 వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన
## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 5 మన (వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శేషగిరి భవన్ లో కారల్ మార్క్స్ 207 వ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్,శేషయ్య,సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్,చంద్రగిరి శ్రీనివాస్,వంగా వెంకట్,వీరస్వామి, ఉట్టికొండ మల్లికార్జున్,కంచర్ల జమలయ్య, భుక్య శ్రీనివాస్, ధర్మరాజు, చారి,విజయ్,మునిగడప వెంకటేశ్వర్లు,సురేష్, గుత్తుల శ్రీనివాస్,మిరియాల రాము, ఫహీం,రత్నకుమారి, భాగ్య లక్ష్మీ, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో కార్పోరేటర్ గంగాధర్ రెడ్డి, బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మే 05 (వాన వార్త ప్రతినిధి)**

గచ్చిబౌలి డివిజన్ నియర్ గుల్ మోర్ పార్క్ కాలనీ డొమినోస్ బిల్డింగ్ 3 అంతస్తు ఐ కాన్స్ జిమ్ ప్రోప్రైటర్ కె. సాయికిరణ్ యాదవ్ ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గుల్ మోర్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసిం, మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి ప్రతి ఒక్కరు ప్రతిరోజు వ్యాయామం చేయాలి అని అన్నారు కార్యక్రమంలో బంజారా మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్, నేతాజీ నగర్ కాలనీ కే నరసింహ యాదవ్, కే విట్టల్ యాదవ్, కే యాదయ్య యాదవ్, కే రాము యాదవ్, ఉపాధ్యక్షుడు రాయుడు, బెస్త అంజయ్య, ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఐ కాన్స్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రోప్రైటర్ సాయికిరణ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు మునుముందు ఇంకా వ్యాపార రంగంలో ముందుకు రావాలని అభివృద్ధి సాధించాలని ఆశీర్వదించారు ఐ కాన్స్ జిమ్ ప్రోప్రైటర్ కే.సాయి కిరణ్ యాదవ్ సంప్రదించవలసిన సెల్ ఫోన్ నెంబర్ 8096922264,8686480906,9573416183.

## ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**–వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ వనుల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్..**

**వేములవాడ , మే 05 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన సర్వే చేసి తొరగ అందించాలని, విధుల్లో అలసత్వం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీం ల ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఇప్పటి వరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు, మిగిలినవి వీలైనంత త్వరగా అందిస్తామని అధికారులు తెలిపారు. భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు మనకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని వారంలో మొత్తం భూ సేకరణ సర్వే పొరపాట్లు జరగకుండా పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే అవార్డులు అందచేస్తామని అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధ భాయి, ఈ ఈ ఆర్%డ%బి రమణయ్య, వేములవాడ మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనాలి



**–సింగరేణి జిఎం పర్సనల్ కు స్ట్రైక్ నోటీసు ఇచ్చిన ఏఐటీయూసీ నాయకులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 5 (మన వార్త ప్రతినిధి )**

కార్మిక చట్టాల స్థానంలో అత్యంత ప్రమాదకరమైన లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించి వేసే లేబరకోడ్ లను నిలిపివేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని,కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పని గంటలను పెంచాలని కేంద్ర ప్రభుత్వ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న ఒక్కరోజు సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నాడు సింగరేణి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో జనరల్ మేనేజర్ పర్సనల్ శ్రీమతి కవిత నాయుడు స్ట్రైక్ నోటీస్ ను కఏ ఐటియుసి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్–ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పోరాడే హక్కును,యూనియన్ పెట్టుకునే హక్కును హరించివేయడం సరికాదని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అప్పటివరకు ఐ పవర్ కమిటీ వేతనాలు లేదా రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీవోలను విడుదల చేసి తక్షణమే వేతనాలను పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఖాలి క్వార్ టర్స్ ను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని,తక్షణమే ఈఎస్ఐను అమలు చేయాలని,చేస్తున్న పని ఆధారంగా హైలీ స్కిల్డ్, స్కిల్డ్,సెమిస్కిల్డ్ వేతనాలను చెల్లించాలని, సీఎంపిఎఫ్ పాసుబుక్కులను అప్డేట్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పిట్టల రామచందర్,కే నరసింహారావు,గుర్రం శ్రీను,సిహెచ్ శ్రీను, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మ గౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను విరమించుకోవాలి



**–పి ఓ డబ్లు..ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ.. ఐద్వా..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మే 7 నుంచి 30 వరకు తెలంగాణ హైదరాబాదులో జరుగుతున్న 72 వ మిస్ వరల్డ్ పోటీలను విరమించుకోవాలని పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీతా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శోభన సబితలు సమావేశమై వారు మాట్లాడుతూ దేశంలో , రాష్ట్రంలో రోజు మహిళలపై , అత్యాచారాలు , జరుగుతుంటే అరికట్టలేని పాలకులు బాధలతో , ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న మహిళల్ని రక్షించడంలో చిత్తశుద్ధి లేదని కానీ అందాల పోటీలు నిర్వహించి రాష్ట్రంలో ఉన్న ప్రజల మీద భారం వేసి పనికి అన్నారు. ఈ పోటీలకు సుమారు 250 కోట్లు ఖర్చు అవుతుందని వీటిని మహిళా సంక్షేమానికి ఖర్చు చేస్తే మహిళల అభివృద్ధికి దోహద పడుతుందఅన్నారు. శ్రమైక జీవన సౌందర్యానికి ప్రాధాన్యత నిచ్చే మహిళలను తల్లిగా , గౌరవించే ఈ దేశంలో అర్ధ నగ్నంగా అంగాంగం కొలిచి సౌందర్య వతులుగా ప్రకటించే మిస్ వరల్డ్ పోటీలను ఈ దేశం మహిళలు ఎంత మాత్రం సహించరని ఇది వారి ఆత్మ గౌరవానికి భంగకరమైనదని కృత్రిమ సాధువుల ద్వారా సాదానాల ద్వారా రంగు , ఎత్తు పెంచుకోవచ్చు అన్న భ్రమలను మహిళల్లో , పిల్లలలో , పెంపొందించడమే లక్ష్యంగా అడ్వర్టైజ్మెంట్లకు పనికొచ్చే ఫ్యాషన్ ప్రపంచ ప్రచార సాధనాలుగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. తెలంగాణ మహిళ ఆత్మ గౌరవ పోరాటానికి స్ఫూర్తి. అందాల పోటీలు ఉమెన్ ఎంపవర్మెంట్ కు సంకేతం కాదు. మహిళల వ్యక్తి వ్యక్తిత్వాన్ని కించపరిచే ప్రపంచ సుందరి పోటీలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్బులు జిల్లా అధ్యక్షురాలు శోభన సబిత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన పూర్వ విద్యార్థి

**ఉప్పల్, మే 05, మన వార్త**

చిలుకనగర్, ప్రభుత్వ పాఠశాల పదవతరగతి పరీక్షలో మెరుగైన ఉత్తీర్ణత సాధించిన చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థి తెలంగాణ సంపత్ సన్మానం చేశారు. మెరుగైన ఉత్తీర్ణత సాధించిన చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బి. అక్షయ–540, ఎస్.సౌమ్య–493 బి. ప్రవీణ్ – 485 ఎం.పూజిత –482 న్ సాయి –481 విద్యార్థులను అభినందించి, తెలంగాణ సంపత్ మాట్లాడుతు ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా విధానం ఉత్తమమైన ఉపాధ్యాయులతో భావితరాల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని అన్నారు. చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని అలాగే విద్యార్థులకు చదువు పరంగా, ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అంజి రెడ్డి, సునీల్ నాయక్ నవీన్ యాదవ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలి



**-సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 48 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 29 , జిల్లా పంచాయతీ శాఖ 8 , సర్వే ల్యాండ్స్ 3 , హౌసింగ్ 2 , ఆర్.టి.సి 2 , లేబర్ , విద్య శాఖ , ఇంటర్మీడియట్ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ పభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు , రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాలను మండల స్పెషల్ అధికారులు గ్రామాలలో తిరిగి అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం కోసం బేస్మెంట్ పూర్తి అయితే ప్రభుత్వం మీ తదుపరి కట్టుబడికి లక్ష రూపాయలు మీ అకౌంట్ లో జమ చేస్తుందని , ఆ తదుపరి 2 లక్షలు జమ చేస్తుందని తెలియజేసి ప్రతి ఒక్క పేద కుటుంబం ఇళ్ళు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ , కలెక్టరేట్ ఏ ఓ జగన్మోహన్ ప్రసాద్ , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి మృతి పట్ల న్యాయవాదుల సంతాపం



**వేములవాడ మే 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి గిరిజ ప్రియదర్శిని మృతి పట్ల సోమవారం వేములవాడ బార్ అసోసియేన్ ఆధ్వర్యంలో బార్ హాల్లో న్యాయవాదులు రెండు నిమిషములు మౌనం పాటించి నివాళులు అర్పించారు. న్యాయమూర్తి మృతితో 33 జిల్లాల్లో కోర్టు విధులను హైకోర్టు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్ పొత్తూరు అనిల్ కుమార్, గుడిసె సదానందం, వేముల సుధాకర్ రెడ్డి, విద్యాసాగర్ రావు, కిషోర్ రావు, కటకం జనార్ధన్, నక్క దివాకర్, పంపరి శంకరయ్య, గుజ్జె మనోహర్ తదితరులు ఉన్నారు.

## రైతులందరికీ ఫార్మర్ గుర్తింపు కార్డు



**-గజ్వేల్ ఏ డి ఏ బాబు నాయక్..**

**గజ్వేల్ మే 05 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

వ్యవసాయ రంగాన్ని ఆధునీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ( యూనిక్ ఐడి )ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందిస్తున్నట్లు గజ్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు బాబు నాయక్ వెల్లడించారు. గజ్వేల్ పట్టణంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూమి కలిగిన రైతులు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు . మే 5 నుండి గ్రామాల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులచే గ్రామాల్లో నమోదు ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ ఐడి నమోదు చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ ఐడి కి ఎలాంటి సంబంధం లేదని రైతు విశిష్ట సంఖ్య ఫార్మాట్ ఐడి పొందుటకు రైతు యొక్క ఆధార్ పాస్ పుస్తకం ఆధార్ లింకు కలిగిన మొబైల్ నెంబర్ తీసుకొని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని లేదా సమీప మీసేవ కేంద్రాల్లో ఫార్మర్ ఐడి కి నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## గోశాలకు పశుగ్రాసం వితరణ..



**ఇల్లంతకుంట మే 05 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీకృష్ణ గోశాలకు వరిగడ్డి కట్టలను సోమవారం రోజున అందించినట్లు బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ అన్నాడి నవీన్ రెడ్డి తెలిపారు. గోశాలలోని నోరులేని పశువుల ఆకలి తీర్చుటకు (మూగ జీవులకు)మానవత్వంగా నిలిచి మనసున్న మహారాజు అన్నాడి నవీన్ రెడ్డి 50 గడ్డి కట్టలు ఒక ట్రాక్టర్ లోడ్ తో సంత ఖర్చులతో వారి తరపున తోచినంత గ్రాసం శ్రీకృష్ణ గోశాలకు పంపించడం జరిగింది. ఇల్లంతకుంట గోశాల కమిటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ సంతోష్ రెడ్డి,కోమటిరెడ్డి తిరుపతిరెడ్డి,లచ్చిరెడ్డి,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 5 (మనవార్త ప్రతినిధి )**

సుజాతనగర్:-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిని నిర్బంధించిన రైతులు ఆరుగాలాలు పంట పండించి సరైన గిట్టుబాటు లేక రైతు రోడ్డు ఎక్కుతున్న పరిస్థితి సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రవేట్ వెంచర్లో సొసైటీ ద్వారా గా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సుజాతనగర్ మండలంలో చుట్టుపక్కల పండించిన పంటలు వేల ఎకరాల పంట అయిన ఈ సొసైటీ ద్వారానే కొనుగోలు చేయాలని నిబంధనకు కట్టుబడి ఉండి రైతులు సొసైటీ ద్వారానే విక్రయిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబడ్లకి 500 బోనసిస్తానని ప్రజలను ఆశ చూపి రైతులు పండించే విధంగా ప్రోత్సాహకాలు వివిధ కార్యక్రమాలు చేస్తూ చేపడుతూ రైతులను ముందుచూపిస్తుందని చెప్పడమే తప్ప ఇక్కడ రైతులకు ఒరిగింది ఏమీ లేదని వారు వాపోతున్నారు. వరి వడ్ల రకం సన్నవ డ్లు మొద్దు వడ్లు రెండు రకాలుగా పండించమని రైతులకు చెప్పి మోసం చేస్తుంది ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధమయ్యారు అనేక వాగ్దానాలు చేస్తూ రైతుల్ని మోసం చేస్తుందని లెక్కకు మించిన హామీలు రైతులు పక్షని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని ఏది నెరవేర్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా ఈ ప్రభుత్వాలు మేలుకొని రైతులకు పండించిన పంటకు సరైన ధర ప్రకటించి అదనపు భారం మోపకుండా గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. అనంతరం రైతులు ధర్నాను విరమించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు నల్లగోపు పుల్లయ్య తెలంగాణ రాష్ట్ర కవులు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు. కత్తి నరసింహారావు యువజన రైతు, మాజీ సర్పంచ్ దిండు లక్ష్మణ్, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సంపు నాయక్ వివిధ ప్రాంతాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పరిధిలోని శేరిగూడ భద్రయపల్లిలో సోమవారం రోజు శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి బీర్ల అయిలయ్యతో పాటు మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ , జైపాల్ యాదవ్ , రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేశం కురుమ , రాష్ట్ర కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకకు విచ్చేసిన బీర్ల అయిలయ్యను కార్యనిర్వహకులు డప్పు డోళ్ల తో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ బీరప్ప కామరతి దేవిలా కళ్యాణ మహోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని , ఈ కళ్యాణం ద్వారా రాష్ట్రంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని ఆనందం వ్యక్తం చేశారు.

## మీ గ్రామాల వద్దకే రెవెన్యూ సిబ్బంది...





**-భూ భారతి ద్వారా గ్రామాలలో భూ సమస్య పరిష్కారం...**

**-జిల్లాలో భూభారతి చట్టం అమలులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఆత్మకూర్ (ఎం) మండలం ఎంపిక...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 05 /మన వార్త జిల్లా ప్రతినిధి**

సోమవారం రోజున రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండలం రాయిపల్లి , సర్వేపల్లి గ్రామాలలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలకు ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి (ఆర్ ఓ ఆర్ చట్టం) అమలులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఆత్మకూర్ (ఎం ) మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సులో ముందుగా ఆ గ్రామంలోని భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను తెలియజేయాలని , ఆ పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం అనంతరం చేయడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ , మార్పులు చేర్పులు , ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మీ గ్రామంలోనే మీ ఇంటి దగ్గరకే వచ్చి రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కరిస్తారన్నారు. భూ భారతి లో దరఖాస్తు పెట్టుకుంటే భూ భారతి రైతులు అర్జీతోపాటు పాస్ పుస్తకం సమస్యలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేయాలని , అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీగ్రామం లోనే పరిశీలించి , కోర్టు పరిధిలో ఉన్న ఆర్జీల మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారు. గ్రామానికి సంబంధించిన పూర్తి రెవెన్యూ దస్త్రాలను తీసుకొని గ్రామాల్లోకి అధికారుల బృందం వస్తుందన్నారు. సమస్య యొక్క దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. తీసుకున్న ప్రతి అర్జీని కంప్యూటర్లో నమోదు చేసి రసీదు ఇవ్వడం జరుగు తుందన్నారు. తీసుకున్న అర్జీలను అదే రోజు గ్రామంలో పరిశీలించి అవసరం అయితే క్షేత్రస్థాయిలో విచారిస్తారన్నారు. వివాదాలు లేని అర్జీలను పరిశీలించి రెవెన్యూ దస్త్రాలను ప్రక్షాళన చేసి పరిష్కార పత్రాలను జూన్ 2వ తేదీన అంద జేస్తారన్నారు. భూ భారతి సేవలు గ్రామంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామ రెవెన్యూ సదస్సులలో ఆర్డీవో కృష్ణారెడ్డి , ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక గ్రామసభల ద్వారానే చేయాలి



**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య..**

**ఇల్లంతకుంట మే 05 (మన వార్త ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజున ఎంపీడీవో శశికళ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. వివరాల ప్రకారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య మాట్లాడుతూ ప్రజా పాలనలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ముందు ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిరుపేదలైన అర్హులకు మాత్రమే అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో పూర్తి స్థాయిలో విచారణ చేయకుండా నిరుపేదలను వదిలేసి ఇల్లు ఉన్నవారికి మళ్ళీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారని ఇల్లు పూర్తిగా లేని నిరుపేదలకు కనీసం అర్హత జాబితాలో పేర్లు కూడా రావడం లేదని అన్నారు. కనీసం గుంట భూమి కూడా లేని పేదలను అర్హత జాబితాలో పేర్లు లేవు కానీ ఎకరాల వ్యవసాయ భూములు ఉన్న వారి పేర్లు మాత్రం అర్హత జాబితాలో ఉన్నాయన్నారు ఆన్లైన్ ద్వారా మాత్రమే ఎంపిక చేశామని చెప్తున్నా పాలకులు మరి నిరుపేదలకు ఆన్లైన్ లో ఎందుకు ఇల్లు రావడం లేదని ఆన్లైన్ లో పేదలకు స్థానం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం వల్ల రాజకీయ రంగు పులుము కుటుందని కావున గ్రామ సభల ద్వారా మాత్రమే నిజమైన నిరుపేదలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామసభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నూతన తెలుగు సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..



**జమ్మికుంట, మే 04( మన వార్త ప్రతినిధి ):**
హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నూతన తెలుగు సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జమ్మికుంట పుర ప్రముఖుల చేత సోమవారం నూతన తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు మరియు వేద పండితులు మాట్లాడుతూ మన హిందూ ధర్మ సంరక్షణ, ధర్మాన్ని కాపాడే విధంగా మన సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దం అయినటువంటి మన మాసాలను తెలుగులో ప్రచురించడం చాలా అభినందనీయమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు మేము ఎల్లవేళలా మీ వెంట ఉంటూ ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతీ హిందువు యొక్క కర్తవ్యం అని చెప్పారు. ఈ నెల 17 న రాజగబోయే శోభాయాత్రకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో జమ్మికుంట పట్టణ పురోహితులు డింగరి హరికృష్ణమాచార్యులు, కపర్తి శర్మ, డింగరి రవికుమార్, సముద్రాల ప్రసాద్,మరింగంటి సంతోష్ కుమరా చార్యులు, ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల రాజయ్య, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, పంచముఖ దేవస్థానం చైర్మన్ శ్రీ మల్లయ్య, సిరిమల్లె జయేందర్, తేల రాజమౌళి, పొలసాని సుధాకర్ రావు,యమసాని సమ్మయ్య, శీల జయప్రకాష్, బుర్ర శివయ్య, ఎక్కటీ రగోతంరెడ్డి, పొనగంటి రవికుమార్(పీజేఆర్ )ఉడుగుల మహేందర్,మురికి మహేష్, రావుల శ్రీనివాస్,ఎగ్గని చందు, కైలాస కోటి గణేష్, దేవులపల్లి నవీన్, ఎదలాపురం అశోక్, పుల్లూరి ఈశ్వర్,పొనగంటి సురేష్, సంధిరీ సారంగపాణి తదితరులు సుదర్శన్ పాల్గొన్నారు.


# వడ దెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలి..



**–హెల్త్ ఎడ్యుకేటర్ ఏ మోహన్ రెడ్డి...**

**జమ్మికుంట, ఏప్రిల్ 05( మన వార్త ప్రతినిధి):**
వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణోగ్రత పెరగటం వల్ల కార్మికులు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుందని, కార్మికులు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలం వావిలాల గ్రామ పెద్ద చెరువు వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఎండ వేడికి విచ్చే వడగాలులతో కలిగే వడ దెబ్బ పై అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ఇటుక బట్టి కార్మికులకు వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు మరియు కార్మికులు రోజుకి 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లి నప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం మరియు సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని కార్మికులకు సూచించారు. ఎండ వేడిమికి డి హై డ్రె షన్ కాకుండా ఉండడానికి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఇటుక బట్టి కార్మికులందరికీ ఓ ఆర్ ఎస్ పాకెట్ల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,ఏ ఎన్ ఎం రమా, ఆశా కార్యకర్త రమ,ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# గాలి బీభత్సానికి లేచిపోయిన ఇంటి పైకప్పు



**శంకరపట్నం:మే05(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
సోమవారం రాత్రి గాలి బీభత్సంతో కురిసిన వర్షానికి రేకుల ఇంటి పైకప్పు లేచిపోయిన సంఘటన జరిగింది. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన కాలేషి సంపత్ రేకుల ఇంటి పైకప్పు లేచిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లినట్లు బాధితుడు సంపత్ వాపోయాడు. ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# హిందూ ఏక్త యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**ఇల్లంతకుంట మే 05 (మన వార్తా ప్రతినిధి):**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏట నిర్వహించే హిందూ ఏక్తాయాత్రను ఈసారి భారీ స్థాయిలో భారీ స్థాయిలో నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. మే 22న కరీంనగర్ లో నిర్వహించే కార్యక్రమానికి ఇల్లంతకుంట మండల కేంద్రంలో సోమవారం రోజున హిందూ ఎక్తా ర్యాలీ మండల కన్వినర్ మామిడి హరీష్ ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. మామిడి హరీష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందువులు పాల్గొని మన హిందూ ఐక్యత చాటుదాం అని పిలుపునివ్వటం జరిగింది. హిందువులను సంఘటితం చేస్తూ హిందూ ధర్మంపై హిందువులపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్,రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం జిల్లా నాయకులు కొలనూర్ ముత్తాక్కా,బీజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు వజ్జెపల్లి శ్రీకాంత్,మండల నాయకులు లోన్మూజ్ చంద్రం,బూత్ అధ్యక్షులు చింతలపెల్లి శ్రీనివాస్ రెడ్డి,జనగాం మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా నవ వధువు వివాహానికి పూస్తే మట్టెలు అందజేత



**గజ్వేల్ మే 05 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ ఆధ్వర్యంలో మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన శ్రీనివాస్ మంగమ్మ దంపతుల కుమార్తె మాధురి వివాహానికి పుస్తే మట్టెలు అందజేశారు,ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు మా అభిమాన నాయకుడు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా పాములపర్తి గ్రామానికి చెందిన నవ వధువు వివాహానికి పూస్తే మట్టెలు అందజేయడం జరిగిందని ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సమావేశం..




**జమ్మికుంట, మే 05( మన వార్త ప్రతినిధి):**
కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమం మరియు గ్రామ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మరియు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నిర్వహించిన కార్యక్రమాన్ని కే వీ కే శాస్త్రవేత్తలు ఆన్లైన్ మాధ్యమం ద్వారా వీక్షించినట్లు జమ్మికుంట కే వీ కే శత్రవేత వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా దేశంలో అభివృద్ధి చేసిన ప్రపంచంలోనే మొట్టమొదటి రెండు జన్యు సవరించిన వరి రకాలను విడుదల చేశారని ,మరియు శాస్త్రీయ పరిశోధన దిశగా ఒక నూతన ఆవిష్కరణకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రెండు రకాల పరిశోధనలో సహకరించిన శాస్త్రవేత్తలను సత్కరించారని,చౌహాన్ మాట్లాడుతూ,ఐ సి ఏ ఆర్ భారతదేశపు మొట్టమొదటి జన్యు సవరించిన వరి రకాలను అభివృద్ధి చేసింది. డీ ఆర్ ఆర్ ధాన్ 100 (కమల) మరియు పూసా డీ ఎస్ టి రైస్ 1. ఈ రకాలు అధిక దిగుబడి, వాతావరణ అనుకూలత మరియు నీటి సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి అని తెలిపారు. ఐ సిఏ ఆర్ 2018లో నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ ఫండ్ కింద రెండు ప్రధాన వరి రకాలను – సాంబ మహసూరి మరియు ఎం టీ యు 1010 మెరుగుపరచడానికి జన్యు ఎడిటింగ్ పరిశోధనను ప్రారంభించింది. దీని ఫలితంగా ఈ క్రింది ప్రయోజనాలను అందించే రెండు రకాలు అభివృద్ధి చేయబడ్డాయని తెలిపారు. దిగుబడిలో 19 శాతం వరకు పెరుగుదల గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలలో 20 శాతం వరకు తగ్గింపు,7,500 మిలియన్ క్యూబిక్ మీటర్ల రెండవ రకం, పూసా డీ ఎస్టీ రైస్ 1ను , ఐ సి ఏ ఆర్, ఐ ఏ ఆర్ ఐ న్యూఢిల్లీ అభివృద్ధి చేసిందని చెప్పినట్లు పేర్కొన్నారు. ఇది ఎం టి యూ 1010 రకంపై ఆధారపడి ఉంటుంది. ఈ రకం ఉప్పు మరియు క్షార నేలల్లో 9.66% నుండి 30.4 శాతం వరకు దిగుబడిని పెంచగలదని,ఇది 20శాతం వరకు ఉత్పత్తిని పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. ఈ రకాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ , ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ , ఒడిశా, జారండ్, బీహార్, ఉత్తరప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల కోసం అభివృద్ధి చెందాయని తెలిపారు. ఈ రకాల అభివృద్ధి అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యం మరియు స్థిరమైన వ్యవసాయం దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని ఆయన తెలిపారు.

# జమ్మికుంటలో విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమం



**జమ్మికుంట, మే 5(మనవార్త)**
జమ్మికుంట విద్యుత్ ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడం అత్యంత అవసరం అని కరీంనగర్ (ఎస్.ఈ) ఎం.రమేష్ బాబు అన్నారు. జమ్మికుంట లోని సువర్ణ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బందికి మరియు వినియోగదారులకు విద్యుత్ సంబంధిత ప్రమాదాలకు దూరంగా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యుత్ తో పని చేసే సందర్భాల్లో ఆచరించవలసిన భద్రతా మార్గదర్శకాలను పాటించడం వల్ల ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకోవచ్చని వారు స్పష్టం చేశారు. అనంతరం అధికారులు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందితో పాటు ప్రజల్లో కూడా భద్రతపై చైతన్యం పెంచే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజినీర్ (ఆపరేషన్స్) ఎస్. లక్ష్మారెడ్డి మరియు డివిజనల్ ఇంజినీర్ (టెక్నికల్, సేఫ్టీ ఆఫీసర్) ఉపేందర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీఇ)సి హెచ్.రాజేందర్ , జమ్మికుంట సబ్‌డివిజన్ అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈలు), సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ



**కరీంనగర్, మే 5(మనవార్త)**
కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలం కాచాపురం గ్రామానికి చెందిన చెందిన కొమ్మరాజుల ఎల్లయ్య కౌలు రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ విషయంపై రైతు స్వరాజ్య వేదిక తరపున వారి కుటుంబాన్ని పరామర్శ చేసి ఈ విషయాన్ని రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ వారికి తెలియజేయగా ఆ సంస్థ ద్వారా రూ.40,000/–లు ఆర్థిక సహాయంతో బర్రె కొని ఇవ్వడం జరిగింది. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బి.కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య లు సమన్వయ కర్తలుగా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య , ఇంజం చైతన్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్లనే తగిన ఆదాయం రాక తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక కలత చెందిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు, ప్రభుత్వ ప్రవేశపెట్టిన 194 జిఓల ద్వారా రైతు ఆత్మహత్య కుటుంబాలకు రూ.6,00,000/–లు, నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా రైతు ఆత్మహత్య కుటుంబాలను త్రిసభ్య కమిటీ ద్వారా గుర్తించి అర్హులైన కుటుంబాలకు, ఎక్స్ గ్రేషియ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రైతు ఆత్మహత్య కుటుంబాలకు రైతు స్వరాజ్య వేదిక, ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ, కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు,ముక్క ఐలయ్య రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్య తదితరులు పాల్గొన్నారు.

**ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా** నా క్లైంట్ గాజుల శ్రీనివాస్ తండ్రి వెంకటరాజం వృత్తి వ్యాపారం. ఆముదాలపల్లి గ్రామం,శంకరపట్నం మండలం,కరీంనగర్ జిల్లా...జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం సర్వే నంబర్,190ఎ/2/2/1 లో గల 4.02ఎకరాల భూమిని కట్కూరి శ్రీనివాసరెడ్డి వారి వద్ద నుండి గుండాల అరుణ రెడ్డి విశ్వేశ్వర ఇండస్ట్రీస్ కోసం కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి సేల్ డిడి ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ నంబరు 258/2022గల దస్తావేజు తేదీ 28/04/2025 రోజున బైక్‌పై హుజురాబాద్ నుండి శంకరపట్నం వస్తుండగా బైక్ ట్యాంక్ కవర్లో పెట్టిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ కొత్తగట్టు కేశవపట్నం మధ్యలో ఎక్కడో పడిపోయినవి. తేదీ 29/4/2025 రోజున కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనైనది. కావున ఇట్టి దస్తావేజులు ఎవరికైనా దొరికిన నా క్లైంట్ గాజుల శ్రీనివాస్ కు అందజేయగలరని విన్నపం. ఎస్,డి/ పివి హరిహరరావు బిఎస్సి,ఎల్ఎల్బి న్యాయవాది 3.0.ఆర్ఎల్.నెం.360 తెలంగాణ ప్రభుత్వం హుజూరాబాద్,జిల్లా కరీంనగర్. సెల్ నెం: 9440405586.